రహదారిపై ప్రయాణం నరకమే!

- వాహనదారులకు తప్పని సర్కస్ ఫీట్లు
- డివిజన్ కేంద్రానికి వెళ్లాలంటే ఇక్కట్లు
- పిట్లం–బాన్సువాడ రోడ్డు దుస్థితి



పిట్లం–బాన్సువాడ రహదారిపై ఏర్పడ్డ భారీ గుంతలు

పిట్లం(జుక్కల్) : రహదారిపై ప్రయాణం చేసేందుకు వాహనదారులకు నరకం తప్పడంలేదు. పిట్లం–బాన్సువాడ రోడ్డు పరిస్థితి అధ్వానంగా మారింది. అడుగడుగున గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల ఈ రోడ్డు వర్షం నీరు నిలిచి మరింత దారుణంగా తయారైంది. వాహనదారులు సర్కస్ ఫీట్లు చేయాల్సి వస్తుంది. పిట్లం మండలం నుంచి డివిజన్ కేంద్రం అయిన బాన్సువాడకు వెళ్లే ప్రధాన రోడ్డు పరిస్థితి ఇలా ఉందని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పిట్లం–బాన్సువాడ రోడ్డు నిత్యం వాహనల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. ఏళ్లుగా సింగిల్ రోడ్డుగా ఉన్న రహదారి గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ రోడ్డుగా నిధులు మంజూరు చేయించి రోడ్డు నిర్మించారు. ఫారెస్ట్ ఉన్న చోట డబుల్ రోడ్డు వేయ్యకుండా అలాగే వదిలేశారు. ప్రస్తుతం వదిలేసిన రోడ్డు పనులు ఇప్పటికీ ప్రారంభానికి నోచుకోలేదు.

అధికలోడ్ ఉన్న లారీల వల్లే..

జుక్కల్ నియోజకవర్గంలో ఇసుక క్వారీలు ఉండడంతో పరిమితికి మించి అధిక లోడ్‌తో వందల సంఖ్యల్లో ఇసుక లారీలు ఈ రోడ్డుపై వెళ్తున్నాయి. దీంతో డబుల్ రోడ్డు వేసి రెండుమూడేళ్లు గడవకముందే ఎక్కువ శాతం దెబ్బతిన్నది. పెద్దపెద్ద గుంతలు ఏర్పడ్డాయి. డబుల్ రోడ్డు వేయ్యని చోట ఈ గుంతలు మరింత పెద్దయ్యాయి. దీంతో ఈ రోడ్డుపై వెళ్లే వాహనాలు చెడిపోతున్నాయి. బాన్సువాడ డివిజన్ కేంద్రానికి వెళ్లాలంటే పిట్లం మండలంలోని సుమారు 20కి పైగా గ్రామాల, తండాల ప్రజలు ఈ రోడ్డు గుండానే వెళ్తారు. డివిజన్ కేంద్రానికి వెళ్లడానికి ప్రధానంగా ఉన్న ఈ రోడ్డు సమస్యను పరిష్కరించేందుకు అధికారులు, పాలకులు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రయాణం కష్టంగా ఉంది



పిట్లం–బాన్సువాడ మధ్యలో రోడ్డుపై పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో రోడ్డుపై వాహనాలు నడపడం చాలా కష్టంగా మారింది. వాహనాలు చెడిపోతున్నాయి. రోడ్డు పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. రోడ్డుకు మరమ్మతులు చేస్తే వాహనదారులకు, ప్రజలకు ఉపయోగంగా ఉంటుంది.

– షేక్ అహ్మద్, వాహనదారుడు, పిట్లం

పరిసరాల పరిశుభ్రత పాటించాలి



బాన్సువాడలోని 13వ వార్డులో మొక్కలు నాటే స్థలాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ గంగాధర్



వజ్జపల్లిలో పరిసరాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో

స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లావ్యాప్తంగా ఆయా గ్రామాల్లో పారిశుధ్య పనులు, మొక్కలు నాటే కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. – సాక్షి నెట్‌వర్క్



గౌరారంలో గ్రామస్తులకు మొక్కల పంపిణీ



షేర్‌శంకర్ తండాలో పారిశుధ్య పనుల పరిశీలన



సీతాయిపల్లిలో మొక్కలు నాటుతున్న అధికారులు



బహ్మేజివాడి శివారులో పిచ్చిమొక్కల తొలగింపు



ఎల్లారెడ్డిలో ఇంటింటికీ మొక్కల పంపిణీ..



లింగంపేట వీధుల్లో పారిశుధ్య పనులు



భిక్కనూరులో మొక్కలు నాటుతున్న ఆర్డీవో



తుజాల్‌పూర్‌లో పారిశుధ్య పనుల పరిశీలన



జప్తిజాన్కంపల్లి పాఠశాలలో పారిశుధ్య పనులు



బాన్సువాడ రూరల్‌లోని సోమేశ్వర్‌లో..

క్లుప్తంగా

కొనసాగుతున్న నిత్యభజనలు



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : మండల కేంద్రంతో పాటు ధర్మారావ్‌పేట్, అమర్లబండ, వజ్జపల్లి, ఉత్తునూర్, తుక్కోజివాడి, తిమ్మోజీవాడి, కుప్రియాల్ తదితర గ్రామాల్లో శ్రావణమాసం సందర్భంగా నిత్యభజన కొనసాగుతోంది. నెల రోజులు భజనలు ఉంటాయన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు



దోమకొండ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వర్సిటీ సౌత్ క్యాంపస్ సోషల్‌వర్క్, నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో దీనిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ శంకర్, నెహ్రూ యువకేంద్రం ప్రతినిధులు సుధాకర్, జ్యోతి, సూపర్‌వైజర్ బాలకిషన్ విద్యార్థులున్నారు.

రోడ్డును బాగు చేయించాలి



తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని బ్రాహ్మణపల్లి– కాలోజీవాడి ప్రధాన రహదారిని బాగు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఈ రోడ్డు అధ్వానంగా ఉండడంతో ప్రయాణికులు అనేక ఇబ్బందులకు గురువుతున్నారు. కొద్దిపాటి వర్షం కురిస్తే చాలు బురదమయంగా మారుతుంది. వాగు మధ్యలో వంతెనను నిర్మించారు. నాణ్యమైన మొరం వేయకపోవడంతో బురదమయంగా మారిందన్నారు. ఈ రోడ్డుపై వెళ్లే బైక్‌లు జారిపడ్డారన్నారు.

మొక్కజొన్న పంట పరిశీలన



గాంధారి(ఎల్లారెడ్డి) : వారం పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీరు నిలువ ఉన్న భూముల్లో మొక్కజొన్న ఎదుగుదల మందగించిందని ఏవో నరేష్ అన్నారు. బుధవారం ఆయన పోతంగల్ ఖుర్దు, కాటేవాడి శివారుల్లో పర్యటించి పంటలను పరిశీలించినట్లు తెలిపారు. పంట పొలాల్లో 13:0:45 ఒక కిలో ఎకరానికి ఫార్ములా500 గ్రాములు కలిపి పిచికారి చేయాలని సూచించారు.

కార్పొరేషన్ చైర్మన్‌కు సన్మానం



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంను బుధవారం జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు మద్దెల బాగయ్య ఆధ్వర్యంలో కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీం కోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సదాశివనగర్, పద్మాజివాడి గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిందం రాజయ్య, గణేశ్‌లు పాల్గొన్నారు.

ఎరుకల కులాలకు న్యాయం చేయాలి



కామారెడ్డి అర్బన్ : ఎస్సీఎస్టీ వర్గీకరణలో ఎరుకల ఉపకులాలకు న్యాయం చేయాలని తెలంగాణ ఎరుకల హక్కుల ఐక్య పోరాట సాధన సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎల్లయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక మున్సిపల్ ఎదుట అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎరుకల హక్కుల ఐక్య పోరాట సాధన సమితి జిల్లా, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ల అప్పగింత

భిక్కనూరు : మండల కేంద్రంతో పాటు తిప్పాపూర్‌లో ఇటీవల సెల్‌ఫోన్లు పోగొట్టుకున్న వారికి సీఈఐఆర్ యాప్ ద్వారా ఫోన్లను కనుగొని ఫోన్ల యజమానులకు అప్పగించినట్లు భిక్కనూరు ఎస్సై సాయికుమార్ బుధవారం తెలిపారు. తిప్పాపూర్ గ్రామానికి చెందిన తుడుం ప్రభుకిరణ్, భిక్కనూరుకు చెందిన సంతోష్ కుమార్, లచ్చపేట గణేష్, స్వామికి ఫోన్లు అందజేశామన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం



పిట్లంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న టీచర్లు

పిట్లం(జుక్కల్) : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో, మండలంలోని అన్నారం గ్రామంలోని అంగన్‌వాడీలో బుధవారం తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు కుమ్మరి అనురాధ, అనురాధ మాట్లాడుతూ బిడ్డకు తల్లి పాలే సురక్షితమని, తల్లిపాల వల్ల బిడ్డలకు లభించే పోషకాల గురించి తల్లులకు వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త, ప్రవీణ, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు తదితురులున్నారు.

లింగంపేట(ఎల్లారెడ్డి): పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడమే ఆరోగ్యకరమని డీఎస్‌సీవో సురేందర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ముంబోజీపేట హెల్త్ సబ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి మోహన్‌రెడ్డి, కార్యదర్శి పవన్, జీవన్‌రావు, ఎఫ్ఏ సాయాగౌడ్, సీసీ రాజేశ్వర్ తదితరులున్నారు.

నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండలంలోని బూర్గుల్ గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. తల్లిపాల ప్రాముఖ్యతను మండల పంచాయతీ అధికారిణి అనిత తల్లులకు వివరించారు. కార్యక్రమంలో అంగనవాడీ టీచర్ పుష్ప తదితరులు ఉన్నారు.

మాచారెడ్డిలో..

మాచారెడ్డి : తల్లి పాల వారోత్సవాల సందర్భంగా తల్లులకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బుధవారం తల్లి పాల ప్రాముఖ్యతపై మండల కేంద్రంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆస్మా, అంగన్‌వాడీ టీచర్లు విజయ, ఇందిర, మంజుల, సరిత ఉన్నారు.

శతాధిక వృద్ధురాలు మృతి



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని బోనాల్ తండాకు చెందిన శతాధిక వృద్ధురాలు కోమ్ని బాయి(110) మంగళవారం రాత్రి మృతి చెందినట్లు తండా వాసులు తెలిపారు. లింగంపేట మండలం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ గన్నూనాయక్ అమ్మమ్మ మృతి చెందడంతో గిరిజన నాయకులు, ఆయా పార్టీల నాయకులు నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

ఎస్సీ సెల్ కన్వీనర్‌గా జగన్



నిజాంసాగర్(జుక్కల్) : కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్‌గా గైని జగన్ నియమించినట్లు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు ప్రకటించారు. ఈ మేరకు బుధవారం మండలంలోని నర్సింగ్‌రావ్ పల్లి గ్రామానికి చెందిన గైని జగన్‌కు ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ నియామకపత్రాన్ని అందజేశారు. తనపై ఉన్న నమ్మకంతో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్‌గా నియమించడం పట్ల ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావుకు జగన్ కృతజ్ఞతలు తెలిపారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



నిజాంసాగర్(జుక్కల్) : ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న వన మహోత్సవాన్ని ప్రతిఒక్కరూ జయప్రదం చేయాలని జెడ్పీ సీఈవో చందర్ సూచించారు. బుధవారం జుక్కల్ మండలంలోని బస్వాపూర్ గ్రామాన్ని ఆయన సందర్శించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వన మహోత్సవం కింద మొక్కలు నాటారు. జుక్కల్ ఎంపీడీవో శ్రీనివాస్ స్థానిక నాయకులు రవి పటేల్ టీచర్లు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

భిక్కనూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. కంటి వైద్యుడు రవీందర్ పటేల్ 127 మంది రోగులను పరీక్షించారు. 11 మందికి శస్త్రచికిత్సల నిమిత్తం కామారెడ్డి ఆస్పత్రికి సిఫార్సు చేశారు.

జెడ్పీ పాఠశాలలో..

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి స్మైల్ కేర్ దంత వైద్యశాల, గీరెడ్డి రవీందర్‌రెడ్డి ఆస్పత్రుల ఆధ్వర్యంలో బుధవారం పట్టణ పరిధిలోని టేక్రియాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దంత వైద్యులు వినోద్‌కుమార్,సౌమ్యలత, రమ్య, ప్రణవి ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు క్రీడా సామగ్రి, నోటు పుస్తకాలు అందజేశారు. హెడ్‌మాస్టర్ శ్రీనివాస్, రవీందర్‌రెడ్డి తదితరులున్నారు.

రోడ్డుపై చెత్త వేస్తే కఠిన చర్యలు



భిక్కనూరు : మండల కేంద్రంలో రోడ్ల పై ఎవరు చెత్తవేసినా చర్యలు తీసుకుంటామని జీపీ ఈవో మహేశ్‌గౌడ్ బుధవారం వ్యాపారులకు నోటీసులు జారీచేశారు. వ్యాపారులు తమ దుకాణాల ఎదుట డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకుని అందులోనే చెత్త వేయాలన్నారు. జీపీ బండి ఉదయం, సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో చెత్తను తీసుకెళ్తుందన్నారు.

కేజ్‌వీల్స్‌తో రోడ్లపైకి రావద్దు



రాజంపేట : కేజ్‌వీల్స్‌తో ట్రాక్టర్లను రోడ్లపైన నడపవద్దని ఎస్సై పుష్పరాజ్ సూచించారు. బుధవారం కమ్యునిటీలో బాగంగా రాజంపేట మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

కామారెడ్డి క్రైం : జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో బుధవారం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లు మారుతున్న కాలానికి అనుగుణంగా కొత్త కొత్త దారుల్లో అమాయకుల ఖాతాలు కొల్లగొడుతున్నారని సైబర్ సెల్ డీఎస్పీ శ్రవణ్‌కుమార్ వివరించారు. సైబర్ సెల్ సిబ్బంది సాయిలు, ప్రవీణ్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నాగిరెడ్డిపేటలో..

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : గుర్తుతెలియని వ్యక్తులు సెల్‌ఫోన్‌లలో పంపిన లింకులను ఏట్టిపరిస్థితులలో కూడ ఓపెన్ చేయవద్దని ఏఎస్సై లచ్చిరాం నాయక్ సూచించారు. నాగిరెడ్డిపేట మండలకేంద్రంలోని యూనియన్ బ్యాంకు వద్ద బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. హెడ్‌కానిస్టేబుల్ పెంటయ్య, కానిస్టేబుళ్లు శివయ్య, వినోద్ కుమార్, మహేష్ తదితరులున్నారు.

బాన్సువాడలో..

బాన్సువాడ : సైబర్ నేరాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీఐ కృష్ణ అన్నారు. బుధవారం బాన్సువాడ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో కామారెడ్డి జిల్లా పోలీస్ శాఖ కళా బృందం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్‌లో వచ్చిన లింక్‌లను ఒకే చేయడంతో మీకు తెలియకుండానే బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు డ్రా అవుతాయని, సైబర్ నేరాలపై విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్ గంగాధర్, కళాబృందం సభ్యులు ప్రభాకర్, సాయిలు, షీటీం సభ్యులు అనిల్, ప్రియాంక ఉన్నారు.

ఎల్లారెడ్డిలో..

ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్సై మహేష్ బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే 1930 నెంబర్‌కు ఫోన్ చేయాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు నిజాం, సతీష్ తదితరులున్నారు.

చిన్నారులకు యూనిఫారాల అందజేత



నిజాంసాగర్(జుక్కల్) : మహమ్మద్ నగర్ మండలంలోని తుంకిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు యూనిఫారాలు అందజేశారు. అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లోని చిన్నారులు అందరూ ఏకరూప దుస్తుల్లో ఉండాలని ప్రభుత్వ లక్ష్యం. ఈ మేరకు అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు మొదటిసారిగా సీఎం రేవంత్‌రెడ్డి యూనిఫారాలు సరఫరా చేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పుప్పాల విఠల్, కుమ్మరి. రాములు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



భిక్కనూరు : పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారితో సమానంగా వేతనాలను ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శులు శంకర్ మాదిగ, లక్ష్మణ్ మాదిగ డిమాండ్ చేశారు. రాష్ట్రం ఏర్పడినప్పుడు అప్పటి సీఎం కేసీఆర్ పారిశుధ్య కార్మికులను ఉద్యోగభద్రత కల్పిస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు గణేష్, శశి తదితరులు పాల్గొన్నారు.

అదనపు బస్సులు నడపాలి



బాన్సువాడ : విద్యార్థుల సౌకర్యార్థం కోసం అదనపు బస్సులు నడపాలని బీజేపీ నాయకులు బుధవారం ఆర్టీసీ డీఎం శ్రీదేవికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ బాన్సువాడ ఆర్టీసీ డిపో పరిధిలో ఉన్న బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాల విద్యార్థుల కోసం అదనపు బస్సు సర్వీసులు నడపాలన్నారు. పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు సరైన సమయాల్లో బస్సులు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతూ కళాశాలలకు, పాఠశాలలకు సమయానికి వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు. కొత్తాబాది మాడల్ స్కూల్‌కు వెళ్లే విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్నందున అదనపు బస్సులు నడపాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ నాయకులు శంకర్‌గౌడ్, పాశ భాస్కర్‌రెడ్డి, కోనాల గంగారెడ్డి, ప్రసాద్ తదితరులున్నారు.

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన



బాన్సువాడ : బీర్కూర్ మండల కేంద్రంలో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనులను బుధవారం స్థానిక నాయకులు పరిశీలించారు. బీర్కూర్ మండల కేంద్రంలోని కమాన్ నుంచి బరంగేడ్గి రోడ్డు వరకు విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రస్తుతం పనులు జరుగుతుండడంతో ఆర్టీసీ బస్సులు చౌరస్తా నుంచే బాన్సువాడకు వెళ్తున్నాయి. దీంతో బస్టాండ్‌లో బస్సుల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు ప్రయాణికులతో మాట్లాడి బస్సులను బస్టాండ్ వరకు వచ్చేలా ఆర్టీసీ అధికారులకు సూచించారు. రోడ్డు పనులను ముమ్మరంగా చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. రోడ్డు పనులను పరిశీలించిన వారిలో నాయకులు మాజీ ఎంపిపి విజయ్‌ప్రకాష్, మాజీ ఎంపీటీసీ సందీప్, మన్నన్, సంతోష్ గుప్త, రాజు, రాజేశ్వర్‌రావు, అశోక్, రఘు, రహీం తదితరులు ఉన్నారు.

సంక్షిప్తం

ఎస్సైకి సన్మానం



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : సదాశివనగర్ ఎస్సై రంజిత్‌ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకంటి సంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ బీరయ్య, రమేశ్ రావు, ప్రభాకర్, రమేశ్, కుమ్మరి రాజు, తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో పుష్పరాజ్‌కు..



రాజంపేట : రాజంపేట ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన పుష్పరాజ్ ను బుధవారం ఎల్లారెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ నరేష్, సీనియర్ నాయకులు సరిలాల్‌ను శాలువతో సత్కరించారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

కామారెడ్డి అర్బన్ : షాద్‌నగర్ అంబేడ్కర్ కాలనీకి చెందిన దళిత మహిళను విచారణ పేరుతో కొట్టిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలని మాదిగ రాజకీయ పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్ బాగయ్య డిమాండ్ చేశారు. ఎస్సీల రక్షణ కోసం ఎన్ని చట్టాలు చేసిన రక్షణ లేకుండా పోతుందన్నారు.

నేడు భిక్కనూరులో రక్తదాన శిబిరం

భిక్కనూరు : మండల కేంద్రంలో ఈనెల గురువారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు రక్తదన శిబిరంను నిర్వహిస్తున్నట్లు ఐవీఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్‌క్రాస్ జిల్లా సమన్వయకర్త బాలు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రక్తదాన శిబిరాన్ని ఆర్‌టీఏ ప్రతినిధి గంగళ్ల రవీందర్ సహకరాంతో నిర్వహిస్తున్నామన్నారు.

అధ్యాపకుడికి వీడ్కోలు

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి గిరిజన సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల జువాలజీ అధ్యాపకులుగా గత ఏడేళ్లుగా పని చేసిన కే మనోహర్‌కు బదిలీ కాగా బుధవారం కళాశాల సిబ్బంది, విద్యార్థులు వీడ్కోలు పలికారు. మనోహర్ ఎల్లారెడ్డిపేట బీసీ సంక్షేమ డిగ్రీ కళాశాల అధ్యాపకులుగా బదిలీ అయ్యారు.

రోడ్డుపై స్తంభాన్ని తొలగించాలి



కామారెడ్డి రూరల్ : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లి గ్రామంలోని 35వ వార్డులో పాత సాయిబాబా గుడి నుంచి దేవునిపల్లి వెళ్లే మార్గంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం పక్కన నడి రోడ్డులో కరెంటు స్తంభం ఉండడంతో ఇబ్బందులు వస్తున్నాయని స్థానికులు పేర్కొన్నారు. విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే స్తంభాన్ని తొలగించాలని కోరారు.